# Surya Telugu Daily

## CM releases 'Ardhika Bharat' book

**Date: 01-11-2010 | Edition: Hyderabad | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 27 H: 4**

**Clip: 1 of 1**


# ‘ఆర్థిక భారత్’ పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలుగులో ఆర్థికపరమైన అంశాలపై ‘ఆర్థిక భారత్’ పుస్తకం రావడం శుభ పరిణామమని ముఖ్యమంత్రి రోశయ్య అన్నారు. ప్రముఖ ఆర్థిక రంగ నిపుణుడు కొమ్మమూరు నరసింహామూర్తి రచించిన ‘ఆర్థిక భారత్’ పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణలో సీఎం ఆవిష్కరించారు. ప్రభుత్వ ఆర్థిక కార్యకలాపాల్లో, బడ్జెట్ నిర్వహణలో నరసింహామూర్తి పలు సలహాలు, సూచనలను తాను ఎప్పుడూ పాటించేవాడి నని సీఎం గుర్తు చేశారు. సరళమైన భాషలో, సామాన్యుడికి ఆర్థికపరమైన విషయాలు చేరాల్సిన అవసరం ఉందని కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రి దగ్గుబాటి పురంధరేశ్వ రి అన్నారు. తన పుస్తకాల ద్వారా సామాన్యుడికి ఆర్థికపరమైన అంశాలపై అవగాహన పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్య మని రచయిత కొమ్మమూరు నరసింహ మూర్తి తెలిపారు.

ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణతోపాటు పలువురు రాజకీయ, ఆర్థిక రంగ ప్రముఖులు పాల్గొన్నారు.



తాజ్‌కృష్ణలో ఆర్థిక భారత్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రోశయ్య. చిత్రంలో కేంద్ర మంత్రి పురంధరేశ్వరి, రచయిత కొమ్మమూరు నరసింహమూర్తి ఉన్నారు.